వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 17 డిసెంబర్ 2022

సీఎం సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్

కమలాపురం, డిసెంబరు 16,

ప్రభాతవార్త:

సీఎం పర్యటన డిసెంబరు 23న ఖరారు కావడంతో కమలాపురం పట్టణంలోని సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో ముఖ్య మంత్రి బహిరంగ సభ ఏర్పాటు చేయడా నికి స్థలాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయరామరాజు పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ హెలీప్యాడ్ దూరాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమంల జేసీ సాయింత్‌వర్మ, ఆర్డీవో ధర్మ చంద్రారెడ్డి, తహసీల్దారు అమరేశ్వరి, ఆర్‌అండ్‌బీ అధికారులు, రెవెన్యూ సిబ్బం ది, స్థానిక వైసీపీ నాయకులు ఎస్‌సీ పుల్లారెడ్డి, ప్రభుత్వ వ్యవసాయ హార్టికల్చర్ సలహాదారుడు ప్రసాద్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మెగా రక్తదాన కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

రాయచోటి టౌన్.డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఈ నెల 21వ తేదీన జరిగే ఆంధ్రప్రదేశ్ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సిపి అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి నందు జరగబోవు మెగా రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వైసిపి మైనార్టీ నాయకులు ఆసుపత్రి కమిటి సభ్యులు మహమ్మద్ ఖాన్ ఈ నేపద్యంలో గురువారం అన్నమయ్య జిల్లాలో డిసిహెచ్ఎస్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా.చంద్రశేఖర్, సీనియర్ వైద్యులు మహేశ్వర్‌రాజు, ఆర్ఎంవో శారదలతో కలసి రక్తదానం శిభిరం నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ మేగా శిభిరం ఏర్పాటు తదనంతరం అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి వైకాపా నాయకుల కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయితే ఈ రక్తదానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మహమ్మద్ ఖాన్ పిలుపునిచ్చారు. అత్యవసర సమయంలో రక్తం దొరకక అనేక మంతి ఇబ్బందులుకు గురికావడమే కాకుండా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మంచి ఉన్నతమైన ఆశయంతో ఏపి సిఎం జన్మదినం రోజున ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు.

రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలలు రూపొందించండి

జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్షా సమావేశం : కలెక్టర్ విజయ్ రామరాజు

కడప, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

అన్నదాతను అన్ని విదాలుగా ఆదుకునేందుకు సాగులో అధిక దిగుబడులు సాధించే విధంగా, రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు అమలు చేయాలని వ్యవసాయ అధికారులకు జిల్లా కలెక్టర్ వి విజయ్ రామరాజు ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో వ్యవసాయ, ఉద్యాన, నీటి వనరులు, మార్కెటింగ్, ప్రకృతి వ్యవసాయం, మత్స్యశాఖ, మార్క్ ఫెడ్ తదితర శాఖలు,ఆదర్శ రైతులు, రైతు సంఘాలతో వ్యవసాయ, అనుబంధ రంగాల భాగస్వామ్య పక్షాల ముఖాముఖీ కార్యక్రమం,వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వి. విజయ్ రామరాజు,జాయింట్ కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ,రాష్ట్ర వ్యవసాయ సలహా దారుడు తిరుపాల్ రెడ్డి, జిల్లా ఉద్యాన సలహా బోర్డ్ చైర్మన్ శివ ప్రసాద్ రెడ్డి,వ్యవసాయ కమిటీ సభ్యులు బలరాం రెడ్డి,డిసిసిబి చైర్మన్ ఝాన్సీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ...జిల్లాలోని 735 రెవెన్యూ గ్రామాలకు గాను. 680 గ్రామాల్లో ఖరీఫ్ 2,33,575 ఎకరాల్లో,రబీ లో 2,22,806 పంటల సాగుకుగాను పూర్తి స్థాయిలో 97.79 ఈ క్రాప్ కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృతమైన సేవలు అందివ్వాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రోత్సహకాల కారణంగా ఈ ఖరీఫ్ లో సాధారణ సాగుబడి కంటే 135% అధికాకంగా సాగుబడిని పెంచగలిగామన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీతో రైతులకు విత్తనాలను, ఎపి మార్క్ ఫెడ్ ద్వారా నాణ్యమైన ఎరువులను అందుబాటులో ఉంచి విక్రయించాలన్నారు. పంట సాగుబడిలో విత్తనం మొదలు.. దిగుబడి వరకు అన్ని దశల్లో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ జరగాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఆర్బికేల ద్వారా వివిధ పథకాలను అందించడంతో నిరంతరం రైతులకు అండగా నిలుస్తోందన్నారు.ఏ రాష్ట్రంలో లేనివిధంగా అరటి, పసుపు టమోటా పంటలకు సైతం కనీస మద్దతు ధర ప్రకటించి అన్ని రకాల పంటల రైతులను ఆదుకుంటోందన్నారు.రాయల సీమ హార్టికల్చర్ హబ్ అని దీనిని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.జిల్లాలో ఈ క్రాప్ కూడా పూర్తి చేయడం ద్వారా రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ సకాలంలో అందుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రంగానికి దాదాపుగా రూ.85 వేల కోట్లు ఖర్చు చేయడం జరింగిందన్నారు.గ్రామాల వారీగా ఆర్బికేల పరిధిలో వ్యవసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై.. ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేసారు. సమావేశంలో రైతులు వెలబుచ్చిన సమస్యలను అని విధాలా పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ సలహా దారుడు తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడంలో మార్కెట్ కమిటీలు మూల స్తంభాల్లా పని చేయాలన్నారు. రైతుల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగుతోందన్నారు. . రైతు భరోసా పథకం ద్వారా సాగు విస్తీర్ణం పెరిగిందని ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ తో, పంట నష్టం వాటిల్లిన రైతులను ఆ పంట కాలాలు ముగియకముందే వారి ఖాతల్లో నగదు జమచేయడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత అర్థం అవుతుందన్నారు. అంతకుముందు అరటి పంటకు బీమా కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గత సమావేశంలో లేవనెత్తిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి అరవి పంటను బీమా పథకం కింద కవర్ చేయడానికి ప్రతిపాదన సమర్పించామని తెలిపారు. రైతులకు డ్రిప్పు పరికరాలు సరఫరా కొరకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గత సమావేశంలో అడిగిన దానికి జిల్లాలో తుంపర్ల సేద్య పరికరాల కొరకు రిజిస్టర్ చేసుకున్న వారికి ఇప్పటివరకు 786 మంది రైతులకు 946 హెక్టార్లకు బిందు తుంపర్ల పరికారాలు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మంజూరు చేశారని తెలిపారు. అలాగే ప్రతి రైతు భరోసా కేంద్రం నందు ఈ క్రాప్ బుకింగ్ జాబితాను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వర రావు, ఉద్యానశాఖ డిడి మైఖేల్ రాజీవ్,''ఆత్మ'' పిడి విజయకుమారి, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.శారద, సీఎంఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) డిపిఎం రామకృష్ణ, మార్కెటింగ్ శాఖ ఎడి హిమశైల, , సివిల్ సప్లై మేనేజర్ సుబ్బారెడ్డి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ అధికారులు,పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సహకార, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

-పిఎంఏవై గ్రామీణ ఇళ్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

-జగనన్న లేఔట్‌లలో మౌళిక వసతులు కల్పించాలి

-హౌసింగ్ లబ్దిదారులందరికి 35వేల రుణం ఇప్పించాలి

రాయచోటి.డిసెంబర్ 16 ప్రభాతవార్త

శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీవీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జగనన్న ఇళ్ల నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ ఏఈలు, డిఈలు, మున్సిపల్ కమీషనర్‌లు, ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు మరింత వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి రోజు రోజుకు పురోగతి కనిపించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మంజూరయిన ఇళ్లన్ని 100శాతం పూర్తి చేయాలని నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబందించి ఒక్కొక్క లబ్దిదారునికి 35 వేల రుణం ఇప్పించాలన్నారు. హౌసింగ్ లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయించడంలో డిఆర్‌డిఏ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఓలు సచివాలయం వారిగా ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమీక్షలు నిర్వహించి ఇచ్చిన లక్ష్యాలను సాధించాలన్నారు. కొన్ని మండలాల్లో అనుకున్న స్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరగడం లేదని, వచ్చే వారం నాటికి నిర్మాణాల్లో పురోగతి కనిపించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించాలన్నదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఈ దిశగా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారిగా ఇళ్ల నిర్మాణాలు పురోగతి సుధీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శివయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, డిఈ శ్రీనివాస్‌రెడ్డి, సిపిఓ కృష్ణనాయక్, మున్సిపల్ కమీషనర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

మాండూస్ తుఫాన్ బాధితులందరికి నష్టపరిహారం అందజేయాలి

-జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి

-ప్రతి రైతుపాలం దగ్గరికి వెళ్లి పంట నష్టం పరిహారం వివరాలు సేకరించాలి

-జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా

రాయచోటి.డిసెంబర్ 16 ప్రభాతవార్త

జిల్లాలో మాండూస్ తుఫాన్ ప్రభావానికి గురైన రైతులందరికి నష్టపరిహారం అందజేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి వ్యవసాయ అనుబంద రంగాల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ మాండూస్ తుఫాన్ ప్రభావం వల్ల జిల్లాలో పంట నష్ట జరిగి ప్రతి రైతుకు పంట నష్ట పరిహారం అందించాలని వ్యవసాయ అనుబంద రంగాల అధికారులకు సూచించారు. రైతులు ఎంతో కష్టపడి పంటలు సాగు చేసుకోవడం జరిగిందని పంట నష్టాన్ని మానవతా దృక్పదంతో ఆలోచించి రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆయన సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో పంట నష్టం జరిగిన ప్రతి రైతు పొలం దగ్గరికి వ్యవసాయ, వ్యవసాయ అనుబంద రంగాల అధికారులు వెళ్లి పక్కాగా పంట నష్టపరిహారం వివరాలు సేకరించాలన్నారు. ఈనెల 24వ తేదీ లోపల ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రైతుల నుంచి సేకరించిన నష్టపరిహారం వివరాలను ఈనెల 25 నుంచి 29వ తేదీ వరకు సామాజిక తనిఖీ కొరకు రైతు భరోసా కేంద్రాలలో జాబితా ప్రదర్శించాలన్నారు. ఈ నెల 30వ తేదీ పంట నష్ట పరిహారం జాబితా ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, వ్యవసాయ అనుబంద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాపాఘ్ని మలుపు వద్ద లారీ బోల్తా

- తృటిలో తప్పిన ప్రమాదం

కమలాపురం, డిసెంబరు 16,

ప్రభాతవార్త:

కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై పాపాఘ్ని నది అప్రోచ్ రోడ్డు మలుపులో ఎర్రగుంట్ల వైపు నుంచి కడప వైపు వేగంగా వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో అదృష్టవశాత్తు పక్కన వెళ్తున్న వాహనదారులకు పెద్ద ప్రమాదమే తప్పింది. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అప్పుడే ఆ దారి వెంట ప్రయాణిస్తున్న ప్రభుత్వ హార్టికల్చర్ సలహాదారుడు ప్రసాద్‌రెడ్డి ఆగి లారీలో ఉన్న డ్రైవర్‌ను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. పొరపాటున ఆ సమయంలో లారీ పక్కగా ఎలాంటి వాహనాలు వెళ్తున్నా వాటిపై దూసుకెళ్లి ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేదని ప్రయాణికులు చెప్పుకోవడం గమనార్హం.

సహజీవనం చేసిన సహచరే అంతమొందించిందా?

రాజంపేటలో వ్యక్తి సజీవ దహనం

అర్బన్ పోలీసుస్టేషన్‌కు సమీపంలో దారుణం

సజీవ దహనమైన వ్యక్తి మృతదేహం

రాజంపేట అర్బన్, డిసెంబరు 16 ప్రభాతవార్త

రాజంపేట అర్బన్ పోలీసుస్టేషన్‌కు సమీపంలోనే ఓ వ్యక్తిని సజీవ దహనం చేసి చంపిన సంచలన సంఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. అర్బన్ పోలీసుస్టేషన్‌కు సుమారు 100 మీటర్ల దూరంలో ఫారెస్ట్ రేంజి కార్యాలయ ప్రహరీగోడ పక్కనే ఈ దారుణ సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే మైదుకూరుకు చెందిన అంకాలరెడ్డికి ఓ రోడ్డు ప్రమాదంలో భార్య చనిపోయింది. అంకాలరెడ్డి కాలు కోల్పోయాడు. కొంతకాలం తర్వాత ఊరూరు తిరుగుతూ యాచక వృత్తికి అలవాటు చేసుకొన్నాడు. ఈ ప్రయాణంలోనే రాణెమ్మ అనే మరో యాచకురాలితో పరిచయం అయ్యింది. వారిద్దరు సహజీవనం చేస్తున్నారు. ఏమి జరిగిందో తెలియదు కాని మృతుడు అంకాలరెడ్డి(55) సజీవ దహనమై ఫారెస్ట్ రేంజి కార్యాలయం ప్రహరీగోడ పక్కనే కనిపించాడు. అర్ధరాత్రి జరగడంతో ఎవరికి ఏమి తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ సంఘటన రాజంపేట పట్టణంలో సంచలనంగా మారింది. ప్రధాన రహదారి పక్కనే వ్యక్తిని సజీవ దహనం చేసి చంపడం సంచలనంగా మారింది. వెంటనే సంఘటన విషయం తెలుసుకొని రాజంపేట డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి, అర్బన్ సిఐ నరసింహరాజులు మృతదేహాన్ని పరిశీలించారు. అంకాలరెడ్డి బంధువులకు సమాచారం అందించారు. అంకాలరెడ్డికి ముగ్గురు కుమార్తెలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిని కూడ భార్య మరణానంతరం ఎప్పుడూ పట్టించుకోలేదని తెలుస్తోంది. రాణెమ్మతో సహజీవనం చేస్తున్న విషయాన్ని బంధువులు పోలీసులకు తెలియజేశారు. అనంతరం పోలీసులు ప్రధాన రహదారిలోని సిసి పుటేజిని పరిశీలించినట్లు తెలుస్తోంది. సిసి పుటేజ్‌లో వికలాంగుడైన అంకాలరెడ్డి, మరో మహిళ వెళుతున్నట్లుగా కనిపించినట్లు తెలుస్తోంది. దీంతో సహజీవనం చేసిన రాణెమ్మ అంతమొందించిందన్న అనుమానం వ్యక్తమవుతోంది. అయితే ఎందుకు ఈ పని చేసింది, అందుకు దారి తీసిన కారణాలేమిటి? అన్నది తెలియాల్సి ఉంది. పూర్తిగా మద్యం సేవించి అక్కడ పడిపోయిన తర్వాత పెట్రోల్ లేదా డీజిల్ పోసి నిప్పంటించినట్లు తెలుస్తోంది. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మంగంపేట పునరావాస గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- గ్రామస్థులకు అనుగుణంగా ఇంటి నిర్మాణ పనులు

- రాజంపేట ఆర్డీవో కోదండరామిరెడ్డి

ఓబులవారిపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న డేంజర్‌జోన్ గ్రామాలైన కాపుపల్లె, హరిజనవాడ, అరుంధతీవాడ, అగ్రహారం పునరావాస గ్రామాలకు సంబంధించిన నూతనంగా ఏర్పాటు చేస్తున్న పునరావాస గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంతో పాటు గ్రామస్థులకు అనుగుణంగా వారి అభ్యర్థన మేరకు అన్ని సౌకర్యాలు ఉండేలా జిల్లా కలెక్టరు, పై అధికారుల ఆదేశాల మేరకు లే అవుట్లు పేపర్ వర్క్ పూర్తి చేశామని పిజికల్‌గా లే అవుట్లు వేసి గ్రామస్థులకు అనుగుణంగా నిర్మాణం పనులు చేపట్టేలా చూస్తామని రాజంపేట ఆర్డీవో కోదండరామిరెడ్డి సూచించారు. శుక్రవారం రాజంపేట ఆర్డీవో సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మంగంపేట గ్రామస్థుల అభ్యర్థన సమావేశానికి ఆయన హాజరై గ్రామస్థుల కోరికలు తెలుసుకున్నారు. వారికి సంబంధించిన దేవాలయాలు, రోడ్లు, పశువుల బీడు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారి డిమాండ్లను వినతిపత్రం రూపంలో తెలిపారు. వాటిని పునరాలోచించి పై అధికారుల ఆదేశాల మేరకు అన్ని విధాలా గ్రామస్థులకు న్యాయం జరిగేలా వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. వచ్చే మంగళవారం రివ్యూ మీటింగ్ తరువాత పునరావాస గ్రామాల లేఅవుట్లకు సంబంధించి భూమి కొలతలు చేపట్టి వారి వారి ఇంటి పట్టాలకు సంబంధించి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అన్ని విధాలా మంగంపేట వాసులకు అధికారుల ఆదేశాల మేరకు తమ వంతు కృషి చేసి వారి సమస్యలు పరిష్కారానికి తమ కృషి ఉంటుందని ఆయన తెలిపారు. మంగంపేట గ్రామస్థుల సమస్యలు కొందరు నాయకులు, అభ్యర్థన ప్రకారం వారికి సౌకర్యార్థంగా నిర్మాణం పనులు చేపడతామని భరోసా ఇచ్చారు. అన్ని విధాలా దగ్గరుండి తహసీల్దార్ పునరావాస పనులు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిఎపారు. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లె తహసీల్దార్ పీర్‌మున్నీ, డీటీసీసీ అప్రూవల్ అధికారులు, గ్రామస్థులు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మాండూస్ ధాటికి ఛిద్రమైన పంటలు

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

గత ఐదు రోజులుగా మాండూస్ తుఫాను ధాటికి జిల్లాలో పంటలు తీవ్రంగా నాశనమయ్యాయి. దాదాపుగా వరి కోత దశలో ఉండగా నీటి పాలయ్యింది. శనగ పంట నీట మునిగి కుళ్లిపోయిన దశలో, ఉద్యానవన పంటలు నేలకొరిగి నల్ల మచ్చ, మొదుళ్ల వద్ద కుళ్లు ఎక్కువగా ఆశించి తీవ్ర నష్టానికి గురి చేసింది. సాధారణంగా జిల్లాలో రబీలో పంటల సాగు జరుగుతుంది. కానీ ఇంతటి విపత్తును రైతులు ఊహించలేదు. రెండు సంవత్సరాలుగా నవంబరు, డిసెంబరు మాసాల్లో వర్షాలు రావడం సహజమే కానీ ఐదు రోజులు వరుసగా రావడం రైతులను కుదేలు చేసింది. వరి పంట డిసెంబరు మాసం చివర్లో కోతలకు సిద్ధంగా ఉండగా ఈ తుఫాను దాటికి పంట నేలకొరిగి గింజ మొత్తం నీట మునిగి కుళ్లిన స్థితిలో పశుగ్రాస వినియోగానికి కూడా పనికి రాని స్థితిలో దర్శనమిస్తోంది. టమోటాను మైదుకూరు, దువ్వూరు వనిపెంట పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా సాగు చేశారు. పంట నేలపాలు కావ డంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అరి, బొప్పాయి, కూరగాయల పంటలు కూడా నేలకొరిగి తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొత చొరవ చూసి భరోసాను కల్పించాలని రైతన్నలు కోరుతున్నారు.

జిల్లాలో రూ.13.643 కోట్లు రుణాలు

లీడ్ బ్యాంక్ మేనేజరు వెంకటేశ్వరరెడ్డి

పీలేరు, డిసెంబరు 16 ప్రభాతవార్తః

రాష్ట్ర ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యానికి మించి బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసినట్లు ఎస్‌బీఐ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో పీలేరు,కేవి.పల్లె, కలకడ, గుర్రం కొండ, వాల్మీకిపురం, కలికిరి మండలాల బ్యాంకు మేనేజర్లు ఏపీఎంలతో సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా మేనేజరు మాట్లాడుతూ జిల్లాలో ఆర్థిక సంవత్సరానికి రూ.9.831 కోట్లు రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.13. 643 కోట్లు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. దాదాపు 140 శాతం రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో వ్యవసాయానికి సంబంధించి రూ. 5,302 కోట్లు రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.7.878కోట్లు ఇచ్చి 149 శాతం సాధించినట్లు తెలిపారు. చిన్న మధ్య తరహారుణాలు రూ1.294కోట్లుకు గాఉన ఇప్పటి వరకు రూ.1,259 కోట్లు రుణాలు ఇచ్చి 97 శాతం సాధించినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్ డీఏ పీడీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కల్పన ద్వారా జిల్లాలో 2700 మందికి రుణాలు ఇవ్వడం లక్ష్యం గా పెట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బ్యాంకు మేనేజర్లు, ఏపీఎంలు పాల్గొన్నారు.

రైల్వే డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

తిరుపతి రైల్వే సబ్ డివిజన్ డీఎస్పీ ఎర్రగుంట్ల రైల్వే పోలీసుస్టేషన్‌ను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇన్‌స్పెక్షన్ సందర్భంగా స్టేషన్‌ను సంబం ధించిన రికార్డులను పరిశీలించారు. సిబ్బంది యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రైల్వే క్యాంటీన్‌కు సంబం ధించిన వెండర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేసి వారితో మాట్లాడారు. అనంతరం జీఆర్పీ సిబ్బంది ఆంర్పీఎఫ్ సిబ్బందితో సమా వేశం నిర్వహించి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సమస్యలను ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడా లని సూచనలు చేశారు. కార్యక్రమంలో కడప ఐఆర్పీ సీఐ మహబూబ్ బాబా, జీఆర్‌పీ సీఐ వెంకటేశ్వర్లు, ఎర్రగుంట్ల జీఆర్‌పీ ఎస్సై వర్మ, జీఆర్‌పీ ఆర్ ఎస్సై రవీంద్ర, ఎర్రగుంట్ల, సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కోలో మౌళిక వసతులు యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి

-మున్సిపల్ కమీషనర్‌లను, కాంట్రాక్టర్‌లను ఆదేశించిన కలెక్టర్

వార్త IV వ పేజీలో

జాతీయ రహదారిలో దుమ్ముకాలుష్యం - డ్రైవర్లు ఆదమరిస్తే అంతే సంగతులు



ఓబులవారిపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:

అసలే వర్షాకాలం, ఆపై ఒక రోజు వర్షం లేకపోవడంతో కడప- చెన్నై జాతీయ ప్రధాన రహదారి మంగంపేట బొమ్మవరం క్రాస్ రోడ్డులో అతి పెద్ద వాహనాలు వెళ్లేటప్పుడు దుమ్ము, దూళి కాలుష్యం అధికంగా దుమ్ము పొగ మంచుగా వ్యాపించడంతో చిన్న వాహనాలు ద్విచక్ర వాహనాలు ఎదురుగా వస్తున్న లారీలు కనిపించ ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ముఖ్యంగా ఈ కాలుష్యంతో ఎక్కడ ప్రాణ నష్టం జరుగుతుందో అని వాహనడ్రైవర్లు బిక్కు బిక్కుమంటూ వాహనాలకు లైట్లు వేసుకొని నడుపుతున్నామని ఆరోపిస్తున్నారు. అధికంగా బెరైటీస్, ముగ్గుపిండి రవాణా చేయడం వల్ల మంగంపేట నుంచి రైల్వేకోడూరు వరకు ఇదే విధంగా జాతీయ రహదారిలో దుమ్ము రోడ్డును వ్యాపించడంతో పొగ మంచుతో ఎదురుగా వస్తున్న వ

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు నందిమండల విద్యార్థులు

పెండ్లిమర్రి, డిసెంబరు 16, ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ స్కూల్ గేమ్స్ పోటీలకు నందిమండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-14 కేటగిరి అనంతపురం జిల్లా కదిరిలో ఈనెల 28, 29, 30 తేదీల్లో జరుగుతాయని ఈ పోటీలకు వెంకశ్రీరాం, ఆదిశేషారెడ్డి, జయసింహారెడ్డి, వెంకట నరసింహా, చరణ్, విష్ణువర్ధన్, సాయికిరణ్, చైతన్య, కీర్తన, పల్లవి, ఉమామహేశ్వరి, జయశ్రీ, అండర్-17 విభాగంలో ప్రకాశం జిల్లా లోని దనకొండలో జరుగుతాయని హెచ్ఎం కళావతి తెలిపారు. అండర్-17లో రహీం, విజయరాజు, ప్రనేష్‌కుమార్, బుజ్జి, శ్రీవిద్య ఎంపిక పట్ల హెచ్ఎం, పాఠశాల పీడీ రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు.

పంటలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

జమ్మలమడుగు, డిసెంబరు 16, ప్రభాతవార్త:

మండలంలోని బొందలకుంట, కె.కొత్తపల్లె గ్రామాల్లో రైతులు సాగు చేసిన శనగ, మినుము పంటలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంటలో వచ్చే వేరుకుళ్లు, తెగుళ్లు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు చేశారు. కె.కొత్తపల్లె గ్రామంలో శివశంకర్‌రెడ్డి అనే రైతు పొలంలో వ్యవసాయ శాఖ ద్వారా చిరు సంచుల పథకం కింద ఉచితంగా అందించిన తిరుపతి 104 అనే మినుము రకాన్ని సాగు చేసిన పొలాన్ని పరిశీలించారు. పలువురు రైతులు సాగు చేసిన పంటలకు పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది ప్రశాంత్, కుమార్, పవన్‌కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పంటలకు ఈ క్రాప్ నమోదు తప్పని సరి

– మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి

జమ్మలమడుగు, డిసెంబరు 16, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో రబీలో సాగు చేసిన పంటలను పంట నమోదు చేసే కార్యక్రమం గురించి క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశాన్ని శుక్రవారం మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు చేసిన పంటలను ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు తప్పకుండా చేయించు కోవాలని తెలిపారు. తద్వారా ప్రభుత్వం ద్వారా పొందే రాయితీలను వివరించారు. ప్రభుత్వం ఆశయాల మేరకు ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రతి పనిని సకాలంలో పూర్తి చేసి ముద్దనూరు మండలంలో అన్ని నివేదికలు పంపి మంచి పేరు వచ్చేలా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉద్యాన సహాయకులు, ఎంఈవోలు పాల్గొన్నారు.

విద్యతో పాటు సమాజంపై అవగాహన కల్పించాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 16, ప్రభాతవార్త:

విద్యార్థులకు చదువుతో పాటు సమాజం గురించి సమాజంలో జరిగే సంఘటనల గురించి పేదరికం గురించి అవగాహన కల్పించాలని సర్వశిక్ష పీవో అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సపోర్టింగ్ ఆంధ్ర లర్నింగ్ ట్రాన్స్‌ఫార్మేషన్ (సాల్డ్) శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోజు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఉన్నత విలువలతో కూడిన లక్ష్యాలు నిర్మిం చుకునేందుకు విద్యార్థులకు క్రీలు, సాంస్కృతిక, గ్రూప్ డిస్కర్షన్, స్టేజ్ ఫియర్, సరళమైన భాష వంటి వాటిపై ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడం వల్ల విద్యార్థులు సులభంగా భవిష్యత్తులో రాణించ గలరని సూచించారు. అనంతరం రీసోర్స్‌పర్సన్లు ఉమామహేశ్వరి, నాగమణి, కుమారి, హాజీరాబాను టీచ్ టూల్స్ మాడ్యుల్స్‌పై శిక్షణ ఇచ్చారు. స్టాల్ స్టేట్ కోఆర్డినేటర్ సాయిరాం, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ధనలక్ష్మీ, ఇంక్లూజిన్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ మిట్ట కేశవరెడ్డి, అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామాంజ నేయులు రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలని వినతి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం పిలుపు మేరకు రాష్ట్రంలో, జిల్లాలో సమస్యలు ఎదుర్కొంటున్న మా గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యల గురించి శుక్రవారం పులివెందుల రెవెన్యూ అధికారికి వినతిపత్రాన్ని ఆ సంఘం నాయకులు ఇచ్చారు. ఇందులో ప్రధానంగా గ్రామ రెవెన్యూ అధికారులు ఎదు ర్కొంటున్న సమస్యలు ప్రతి పనిని వీఆర్వోలతో చేయించడం, రీసర్వేకు సంబంధించి బిల్లులు మంజూరు చేయాలని, అధికారులు అధిక ఒత్తిడి తేకుండా ప్రశాం తంగా వీఆర్వోలతో పనులు చేయించుకోవాలని తెలిపారు. ఇలా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వీఆర్వోల న్యాయం చేయాలని జిల్లా అధ్యక్షులు మస్తాన్ వల్లీ డిమాండ్ చేశారు.

సీఐటీయూ 9వ మహాసభలు జయప్రదం చేయండి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

వైవీయూలో శుక్రవారం సీఐటీయూ మహాసభలు జయప్రదం చేయాలని గోడ పత్రాలు విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి పాల్గొని మాట్లాడుతూ దేశ్యాప్తంగా ఉద్యోగ, కార్మిక వర్గాలకు వారి పోరాటాలకు అండగా నిలుస్తున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) 9వ జిల్లా మహాసభలు 2022 డిసెంబరు 29, 30 తేదీల్లో కడప నగరంలో జరుగుతాయన్నారు. కార్యక్రమానికి ముఖ్య నాయకులు హాజరవుతారని వేలాది మంది కార్మికులు, ఉద్యోగు లతో ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. సభకు జిల్లాలోని 60 రంగాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్శిటీ నాయకులు రాధాకృష్ణ, అనిల్‌కుమార్‌రెడ్డి, వెంకటేష్, రాయుడు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే అందరికీ విద్య, ఉపాధి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

ఐక్య పోరాటాలతోనే అందరికీ విద్య, ఉపాధి సాధ్యమని ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభ పిలుపునిచ్చిందని ఎస్ఎఫ్ఐ కడప, అన్నమయ్య జిల్లాల కార్యదర్శులురాజశేంద్ర ప్రసాద్, నరసింహులు తెలిపారు. హైదరాబాదులో జరగుతున్న ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభకు కడప, అన్నమయ్య జిల్లాల నుంచి ప్రతినిధులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్శిటీలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభ ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కోసం అందరికీ విద్య ఉపాధి కోసం చర్చించి పలు తీర్మాణాలు చేసిందన్నారు. రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు సాధనకు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధమవ్వాలని విద్యార్థి లోనానికి పిలుపు నిచ్చారు.

వైభవోపేతంగా శ్రీకాళ భైరవ స్వామి జయంతి ఉత్సవాలు

కడప కార్పొరేషన్, డిసెంబరు 16, ప్రభాతవార్త:

సాక్షాత్ ఆ పరమశివుడి ప్రతిరూపమైన శ్రీకాలభైరవుడి దేశంలోని శక్తి పీఠాలను పరిరక్షిస్తున్నాడు. కాలభైరవుడు వాటర్ గండి మార్గమధ్యలో ఉన్న ఎంఎస్ కొట్టాలలో కొలువుదీరి ఉన్నారు. శ్రీకాలభైరవ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు పంచామృతాభిషేకం, 9 గంటలకు కుష్మాండ హారతి, 500 మంది మహిళలతో కాలభైరవ శాంతి హోమం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా బాసట స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బాలాజీరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీధర్‌శర్మ, బాసట సభ్యులు డీఎ కార్తీక్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా పట్టణాభివృద్ధి

పీలేరు, డిసెంబరు 16 ప్రభాతవార్తః

శుక్రవారం ఏపీ టూరిజం అన్నమయ్య జిల్లా టూరిజం అధికారి నాగభూషణం ఏపీ టూరిజం కౌన్సిల్ మెంబర్ షేక్ షాకీర్ ఆధ్వర్యంలో పీలేరులోని రహదారుల పక్కన టూరిజం భవనాలు, సదుపాయాలు అమ్యూజ్ మెంటు పార్కు ఏర్పాటుచేయడానికి తిరుపతిమార్గంలోని వివిధ ప్రాంతాలలో స్థల పరిశీలన చేయడం జరిగింది. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో పర్యాటక కేంద్రంగా పీలేరును అభివద్ధిచేసి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్, సర్వేయర్ రామాంజులు, యోగ, రెవెన్యూ సిబ్బందితోపాటు ఇంతియాజ్, నాగార్జున ఉబేదుల్లా పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల మెటీరియల్ పంపిణీ

పెద్దతిప్పసముద్రం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

హెచ్ ఆర్ సి రిత్ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 10.000 విలువ గల నోట్ పుస్తకాల మెటీరియల్స్ పంపిణీ. పెద్ద తిప్ప సముద్రం డిసెంబర్ 16 ప్రభాతవార్త. తంబళ్లపల్లి నియోజకవర్గం లోని పిటిఎం మండలానికి చెందిన దేవప్పకోట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు శుక్రవారం రోజున హెచ్ ఆర్ సి విత్ ఇన్ఫర్మేషన్ సంస్థ తరపున జిల్లా జయింట్ సెక్రెటరీ సిద్దా. మహమ్మద్ రఫీ.గంగరాజు. మండల ప్రెసిడెంట్ దేవప్పకోట శివకుమార్ లు 10,000 విలువగల నోట్ పుస్తకాలతో పాటు స్టేషనరీ మెటీరియల్స్‌ను ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు మాట్లాడుతూ పెద్ద పెద్ద చదువులు చదివి ఉన్నత స్థాయిని ఎదగాలని తమ పెద్దల పట్ల క్రమశిక్షణతో మెలగాలని వారు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనిత సురేష్. ఎంపీటీసీ ఆనంద్ రెడ్డి. స్కూల్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు. శ్రీని వాసులు రెడ్డి. శ్రీరాములు. ఆదిరెడ్డి. వాణి. టీచర్ రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధిపై సమీక్షా సమావేశం

పెద్దతిప్ప సముద్రం డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండల స్థాయి జి.పి.డి. పి శిక్షణ కార్యక్రమం ప్రజా ప్రణాళిక ప్రచారం అనే కార్యక్రమం ప్రజాప్రతినిధులు అధికారులు మండల కేంద్రమైన పిటిఎంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉంగరాల శివన్న లు మాట్లాడుతూ మండలంలోని జరిగిన అభివృద్ధి గురించి జరుగుపోవు కార్యక్రమాల ప్రణాళికలను గురించి చర్చించుకున్నారు. మారు మూల గ్రామాల్లోని సమస్యలపై చర్చించుకున్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సాంబశివ. హౌసిం గ్ ఏఈ శ్రీనివాసులు. ట్రాన్స్కో ఏఈ ఉత్తన్న. ఆర్డబ్ల్యూఎస్ మెకానిక్ చంద్ర. సర్పంచులు సుబ్బిరెడ్డి రహమతుల్లా అనసూయ మంజునాథ్ రెడ్డి భాగ్యమ్మ నారాయణరెడ్డి. శ్రీదేవి రామకృష్ణ. భాస్కర్ నాయుడు. లోకేష్ రెడ్డి. వైస్ ఎంపీపీ శోభాశంకర్. మాజీ సర్పంచ్ మల్లెల వెంకట. ఎంపీటీసీలు కార్యం చంద్ర.ఉతన్న .కేశవ. వాటర్ షెడ్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి. వైసీపీ నాయకులు కుంచె శ్రీనివాసులు. సాధిక్ భాష. శివారెడ్డి శివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం

ప్రొద్దుటూరు అర్బన్ డిసెంబర్ 16, ప్రభాతవార్త

గడప గడప కార్యక్రమంలో రాష్ట్రంలోనే ప్రొద్దుటూరు నియోజకవర్గం 2 వ స్థానం వచ్చిన సందర్భంగా శుక్రవారం బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ రసపుత్ర రజిని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ని సన్మానించి కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డైరెక్టర్ లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధ్యత లేని పాలనతో తప్పని బాధలు

వాల్మీకిపురం, డిసెంబరు 16 ప్రభాతవార్తః

రాష్ట్రంలో పాలకుల బాధ్యత లేని పాలనతో ప్రజలకు బాధలు తప్పడం లేదని మండల తెదేపా అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని సాకిరేవుపల్లెలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో తెదేపా నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించి వైకాపా ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాధ్యత లేని వైకాపా ప్రభుత్వ పాలనలో నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్, బస్సు చార్జీలు పెరగడంతో సగటు కుటుంబ వ్యయం విపరీతంగా పెరిగి పోయి నిరుపేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులకు కరపత్రాలను పంచిపెట్టి రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చంద్రమౌళి, తెదేపా సీనియర్ నాయకులు సయ్యద్‌బాషా, డిష్ బ్రదర్స్, శ్రీనాథ్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, చిన్నరెడ్డి, మహేశ్వరరెడ్డి, సోము, భాస్కర్, నాగరాజు, పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్పు రద్దుచేయడం దారుణం

పీలేరు, డిసెంబరు 16 ప్రభాతవార్తః

కేంద్ర ప్రభుత్వం మైనారిటీల విద్యార్థులకు సంబం ధించి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్కాలర్‌షిప్పు రద్దు చేయడం దారుణమని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపా ధ్యక్షులు అమతతేజ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో వెనుకబడిన వర్గా లకు 1989లో అబ్దుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా ఇందియాలో ఐఐటీలు పెద్ద యూనివర్శిటీలు నిర్మించారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముస్లీం మీదనే పెత్తనం కొనసాగుతోందన్నారు ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవలు అందించే సంస్థలను ప్రయివేటు పరం చేయడమే బీజేపీ లక్ష్యం అన్నారు. 2024లో కాంగ్రెస్ అధికారంలోకి మళ్లీ వస్తుందని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

రక్తహీనతపై అవగాహన సదస్సు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

పట్టణంలోని రెండో వార్డ్ మున్సిపల్ హైస్కూల్ నందు వైఎంఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం 10 నుంచి 19 సంవత్సరముల యుక్త వయస్సు బాలికలకు బరువు, ఎత్తు, కొలతలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ బాలికల నుద్దేశించి మాట్లాడుతూ యుక్త వయసులో బాలికలు రక్తహీనతకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అమ్మాయిలకు హిమోగ్లోబిన్ 12 గ్రాముల పైన ఉండాలని, రక్తహీనత వల్ల ఎదురయ్యే సమస్యలను వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం 52 మంది బాలికలకు వార్డ్ హెల్త్ సెక్రటరీ రక్త పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గీత, సిఓ సుబ్బారెడ్డి, ఆశా వర్కర్లు గంగాదేవి, రమణమ్మ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

కడప ఏడురోడ్లు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

నగరంలోని ప్రకాష్ నగర్ అర్బన్ బాయ్స్ హాస్టల్లోని విద్యార్థులకు పోతుల చిన్న ఓబుల్ రెడ్డి, కంచమ్మ, సరస్వతమ్మ స్మారక ట్రస్ట్, చైర్మన్ పోతుల వెంకట్రామిరెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. శుక్రవారం పోతుల వెంకట్రామిరెడ్డి కుమార్తె నారా చందన, విష్ణు చైతన్యల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పోతుల వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య జిల్లా కార్యదర్శి గౌరీ శంకర్, టూరిజం సంస్థ కార్యదర్శి కొండూరు జనార్దన్ రాజు, గొబ్బూరి కోటేశ్వరరావు, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెలుకవలు పాటించినపుడే వ్యవసాయాభివృద్ధి సాధ్యం

గోపవరం,డిసెంబర్ 16 ప్రభాతవార్త;

మెలుకవలు పాటించినపుడే వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుందని తాహశీల్దారు జీవన్ చంద్రశేఖర్,మండల వ్యవసాయాధికారి అరవిందనాయక్‌లు సంయుక్తంగా పేర్కొంన్నారు.స్థానిక తాహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం రబీ సాగు విషయంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందేందుకు రైతులు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. అదే విధంగా జీవ ఎరువుల పై అవగాహణను పెంపొందించుకోవాలన్నారు. పరీక్ష చేయబడ్డ విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అందు బాటులో ఉన్న అదికారుల సేవలను కూడా రైతులు సద్వినియోగించుకోవాలన్నారు.

ప్రజలకు ఉత్తమ సేవలందించాలి : ఎంఎస్ఓ నాగరాజు

గోపవరం,డిసెంబర్ 16 ప్రభాతవార్త;

ప్రజలకు ఆయా శాఖాధికారులు ఉత్తమ సేవలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రత్యేకాదికారి ఎమ్.నాగరాజు అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయపు సబాభవనంలో అభివృద్ధి పై ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయపు సబ్బంది ఎప్పటి కప్పుడు గ్రామీణాభివృద్ధ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.కార్యక్రమంలో తాహశీల్దారు జీవన్‌చంద్రశేఖర్, ఎంపిడిఓ హరి నారాయణలు పలు రకాలైన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఆయా శాఖాదికారులు ఈఓపిఆర్‌డి హసీనాలు పాల్గొన్నారు.

టిడిపికి అధికారం ఇవ్వండి...అభివృద్ధి చూడండి

పెద్దతిప్పసముద్రం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి చూడాలంటే మళ్లీ తెలుగుదేశం పార్టీకి పట్టం కటాలని ఎనలేని అభివృద్ధి జరుగుతుందని తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ తెలిపారు ఆయన శుక్రవారం పిటిఎం మండలంలోని కందుకూరు గ్రామపంచాయతీలో మొదట స్థానిక ముషవలి దర్గాలో సందర్శించి స్థానిక బస్టాప్ సమీపంలో గల సర్కిల్‌లో రచ్చబండ కార్యక్రమం తెలుగుదేశం నాయకులు. కార్యకర్తలు ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన వైసీపీ ప్రభుత్వం గురించి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి పథకాలను అందజేస్తున్నామని అందులో వివిధ రకాలుగా కోతలు విధిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అగ్ని ప్రమాదాలు ఏవైనా జరిగితే చంద్రబాబు బీమా పథకం ద్వారా 5 లక్షల వరకు బాధ్యతలకు అందేదని ఆయన కొనియాడారు కందు కూరు గ్రామంపుర వీధుల్లో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ శంకర్ యాదవ్ నియోజకవర్గం పరిశీలికలు గురువారెడ్డి. టిడిపి నాయకులు. కార్యకర్తలు. అభిమానులు కలిసి ఇదేమి ఖర్మ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి.మాజీ మార్కెట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప. శ్రీనాథ్ రెడ్డి.సీనియర్ నాయకులు పట్టా సురేంద్ర నాయుడు. మద్దయ్యగారి పల్లి హరి. మండల కార్యదర్శి శివానంద. కార్యనిర్వ కార్యదర్శి మస్తాన్. రాష్ట్ర కార్యదర్శి ఎస్సి సెల్ శ్రీనివాసులు. యువ నాయకులు మనోజ్ జయంత్ రెడ్డి. ఇవి బ్రదర్స్ శంకర్. భయ్యా రెడ్డి. ఎల్ఐసి శ్రీనివాసులు. బాబు. గుప్తా. రమేష్. శంకర. మోపు రెడ్డి. లక్ష్మీనారాయణ తెలుగుదేశం నాయ కులు.కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు చేసిన వారికి బహుమతి

పీలేరు, డిసెంబరు 16 ప్రభాతవార్తః

స్థానిక డిపో ఆవరణంలో అత్యధిక ఇంధన పొదుపు సాధించిన ఎండీఎన్ రెడ్డి, ఎస్ఏ హక్‌లకు స్థానిక గ్యారేజీలో గ్యారేజీ ఇన్‌చార్జి హరినాథరెడ్డి, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టర్ ఆనంద్, గ్యారేజీ సిబ్బంది సమక్షంలో డిపోమేనేజరు బండ్ల కుమార్ అత్యధిక ఇంధన పొదుపు సాధించిన వారికి రూ.500, రూ.300లు నగదు బహుమతి ఇచ్చి వారిని ప్రోత్సహించారు. డీఎం మాట్లాడుతూ ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి ఎ లాంటి ఫిర్యాదులు లేకుండా సర్వీసు చేసి అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం

వాల్మీకిపురం, డిసెంబరు 16 ప్రభాతవార్తః

మేజరు పంచాయతీ పరిధిలో ప్రజలకు సత్వరం తాగునీటి సరఫరాను మెరుగు పరిచేందుకు రూ.కోటి నిధులతో మూడు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టనున్నట్లు ఉప సర్పంచి బిడ్డల కేశవరెడ్డి తెలిపారు. ఇందు కోసం అధికారులతో కలిసి ట్యాంకు నిర్మాణాలకు శుక్రవారం స్థల పరిశీలన చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో రూ. కోటి నిధులు మంజూరు అయ్యాయని ఈనిధులతో మేజరు పంచాయతీ పరిది లోని రామ్‌నగర్‌కాలనీ, బైపాస్‌రోడ్డు, వాల్మీకినగర్ ప్రాంతా లలో మూడు ట్యాంకుల నిర్మాణాన్ని చేపడుతామన్నారు. పంచాయతీ ఈఓ ఉదయ్‌కుమార్, నాయకులు రామకష్టారెడ్డి , మల్లికార్జునరెడ్డి, చంద్రారెడ్డి

సిఎం సహాయనిధి మంజూరు

పెనగలూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త

గౌతమ్ అనే బాలుడికి 5.30 లక్షల రూపాయలు మంజూరైంది. మండల పరిధిలోని సింగనమలకు చెందిన గౌతమ్ కొద్దిరోజులుగా వినికిడి లోపంతో బాధ పడుతున్నాడు. విజయవాడలోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా 5.30 లక్షల రూపాయలు వైద్యానికి అవుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. బాలుని తల్లిదండ్రులు ప్రభుత్వవిప్, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి సిఎం సహాయనిధి నుండి మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పుచ్చకాయల శివశంకర్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగస్థుల సమస్యలను పరిష్కరించాలి

కడప కార్పొరేషన్, డిసెంబరు 16, ప్రభాతవార్త:

మెడికల్ ఉద్యోగస్థుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సిటీ యూనియన్ నగర అధ్యక్షులు చిన్నయ్య, నగర కార్యదర్శి శైలేశ్వర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం కడప నగరంలో ఆయన మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టులకు ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరారు. అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగస్థులకు సకాల

మదనపల్లెలో వేడెక్కుతున్న రాజకీయాలు

గడప గడపతో వైకాపా-ఇదేమి ఖర్మతో టిడిపి

మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

మదనపల్లె నియోజకవర్గంలో రాజకీయాలు రోజు రోజుకు వేడెక్కు తున్నాయి. నాలుగు నెలలుగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా మదనపల్లె మున్సిపాలిటి పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకెళ్ళి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి గడపకు ఎమ్మెల్యే, నాయకులు, కౌన్సిలర్లతో కలసి వెళ్ళి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. వైకాపా ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి లబ్దిదారులకు క్షుణ్ణంగా వివరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ గతంలో భాదుడే బాదుడు కార్యక్రమం, ప్రస్తుతం ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అన్న నినాదంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నియో జకవర్గంలో కొన్నాళ్ళుగా టిడిపి నాయకులతో కలసి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇరు పార్టీల వారు 2024 ఎన్నికలే లక్ష్యంగా ప్రజల్లోకి వెలుతున్నారు. రెండు రోజుల క్రితం వైకాపాకు సంబంధించి నియోజవకర్గ పరిశీలకులు హబీబుల్లాఖాన్ నియోజకవర్గ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లతో విస్తృత సమావేశం సైతం నిర్వహించారు. ఇక జనసేన, కాంగ్రెస్, బిజెపి నామమాత్రంగా ఆ పార్టీల అధిష్టానం పిలుపు మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా వైకాపా, టిడిపి మద్యే పోటీ నెలకొంటోంది. ముఖ్యమంత్రి ఇటీవల మదనపల్లెపర్యటకు విచ్చేసి నపుడు ఇచ్చిన వాగ్దానాలతో ఆ పార్టీలో జోస్ నెలకొంది. గతంలో జరిగిన సంస్థాగత ఎన్నికల్లో అన్ని వైకాపా కైవసం చేసుకోవడంతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైకాపానే విజయం పొందుతుందని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

విఆర్ఎస్ఎస్ నాయకులు రిలే నిరాహారదీక్షలు

మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలంటూ విఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు ఆధ్వర్యంలో శుక్రవారం చిత్తూరు బస్టాండు వాల్మీకి సర్కిల్ వద్ద రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడతూ పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సందర్భంగా వాల్మీకులను ఎస్‌టి పునరుద్దరణ ధ్యేయంగా నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. బిసిలలో అట్టడగు బలహీనవర్గంగా వెనుకబడి ఉన్న వాల్మీకులను వెంటనే ఎస్‌టి జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎస్‌టి జాబితాలో చేర్చేవరకు రిలేనిరా హరదీక్ష కొనసాగిస్తామ న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బొగ్గిటి క్రిష్ణమూర్తి, నియోజకవర్గ అధ్యక్షులు పులిశ్రీనివాసులు, నాయకులు గంగరాజు, విజయమోహన్, రవి, వెంకట రమణ, రామాంజులు, శంకరా, భాస్కరా, జయ సింహా, రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

వెనుకబడిన కులాలను విస్మరించిన కేంద్ర ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. చిత్తూరు బస్టాండులోని వాల్మీకి సర్కిల్‌లో శుక్రవారం విఆర్ఎస్ఎస్ నాయకులు చేపట్టిన రిలేనిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వాల్మీకులు అందరూ ఎస్‌టి జాబితాలో ఉంటే రాష్ట్రంలో మాత్రం వాల్మీకులు బిసిలుగానే ఉన్నారన్నారు. వాల్మీకులను తక్షణం ఎస్‌టిగా గుర్తించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో వాల్మీకుల ఎస్‌టి బిల్లును ప్రవేశపెట్టి వాల్మీకులకు న్యాయం చేయాలన్నారు. ఎస్‌టిలో చేర్చాలని వాల్మీకులు 66సంవత్సరాల నుంచి చేస్తున్న పోరాటం ఎంతో భాదాకరమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. ఆయన వెంట విఆర్ఎస్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్, షోయాప్ శీన, రెడ్డిబూ పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి బ్యాటమెంటన్ పోటీలకు శ్రీచైతన్య విద్యార్థులు ఎంపిక

మదనపల్లెక్రైం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

చిత్తూరు, అన్నమయ్య ఉమ్మడి జిల్లా స్థాయిబ బ్యాటమెంటన్ పోటీల్లో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ మదనపల్లె విద్యార్థులు ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకుఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. శ్రీ చైతన్య ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌ఓ 4వ తరగతి విద్యార్థిని మన్విత అండర్-14, 9వ తరగతి విద్యార్థిని గ్రీష్మ అండర్-17 కింద పోటీ చేసి అత్యంత ప్రతిభ కనపరడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన ఇద్దరి విద్యార్థినులను ఏజిఎం శ్రీనివాసులు, ఆర్ఐ శ్రీధర్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిహితేష్

మదనపల్లెక్రైం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

మదనపల్లెలోని విజయభారతి స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలంటూ పోస్టర్లను విడుదల చేశారు. ఏవిబిపి 41వ రాష్ట్ర మహాసభలు ఈనెల 22, 23, 24 తేదీల్లో కర్నూల్‌లో జరిగే ఈ మహాసభలకు రాష్ట్ర నలమూలలన ఉంచి ఎబివిపి నాయకులు తరలివచ్చి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిహితేష్, పట్టణ అధ్యక్షులు విజయ్, బాగ్ కన్వీనర్ గౌతంరెడ్డి, కార్యదర్శి ఉమాసాయి, సహకారదర్శి అనీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

మనిషి మేధస్సును పెంచేది పుస్తకాలే : సిఐ

మదనపల్లెక్రైం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

మనిషి మేధస్సునుపెంచేది పుస్తకాలే అని రెండవ పట్టణ సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. శుక్రవారం మదనపల్లె జిల్లా ఆసుపత్రి ఎదుట విశాలాంధ్ర పబ్లిషింగ్ బుక్ హోస్ బస్సును సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి అధునిక ప్రపంచంలో మనిషిని విజ్ఞానం వైపు నడిపించేది పుస్తకమనీ, పుస్తక పఠనంతోనే రుగ్మతాలు వైదోలుగుతాయని అన్నారు. పుస్తకాలతో స్నేహం చేస్తే మంచి సమాజాన్ని అందించవచ్చాన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు క్రిష్ణప్ప, నియోజక వర్గ కార్యదర్శి శ్రీనివాసగౌడ్, పట్టణ కార్యదర్శి కె.మురళి, మాజీఏఐఎస్ఎస్ నాయకులు భాస్కర్, ఆదెప్ప, శోభ, ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన మర్రికుంటపల్లె విద్యార్థులు

కలికిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

మండల స్థాయి స్టాప్‌వేర్‌యాప్ ప్రోగ్రామ్‌లో జరిగిన పోటీలలో మర్రికుంట పల్లె పంచాయతీలోని ఎల్లంపల్లి ఆప్ మర్రికుంటపల్లె యూపి పాఠశాల విద్యా ర్థినులు పి.సంధ్య, టి.లక్ష్మిలు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాస్తాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు చాముండేశ్వరయ్య తెలిపారు.

చదువుతో పాటు ఆధ్మాత్మిక చింతన అలవర్చుకోవాలి

జ్ఞానాంభిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గురుప్రసాద్

మదనపల్లెక్రైం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతోపాటు అధ్యాత్మిక చింతన అలవరుచుకోవాలని శ్రీజ్ఞానాంభిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంత స్వామి ఆశీస్సులతో పెంచుపాడు రోడ్డులోని సచ్చిదానం ఆశ్రమ ప్రతినిధి వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జ్ఞానాంభిక డిగ్రీ కళాశాలలో అనఘాష్టమి వ్రతం వేడుకగా నిర్వహించారు. ఈసందర్భంగా గురు ప్రసాద్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నవిధంగానే తల్లిదండ్రుల పట్ల గౌరవం, దేవుడి పట్ల భక్తి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

పంచాయతీరాజ్ శాఖ సలహాదారుడు నాగార్జునరెడ్డి

కలికిరి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామీణ పంచాయతీ రాజ్‌శాఖ సలహాదారులు నాగార్జునరెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలో శుక్రవారం రెండవ రోజు పర్యటించారు. ఈసందర్భంగా కలికిరి పంచాయితీలోని సచివాలయం-4, అదేవిదంగా గుట్ట పాళ్యం పంచాయితీలోని సచివాలయం, మహాల్ సచివాలయాన్ని ఆయన ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి పేద ప్రజల కోసం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అర్హులైన లబ్దిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో ఆర్థికసాయం అందించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డినే నని అయన పేర్కొన్నారు. శాఖల వారీగా అమలవుతున్న పథకాలపై అధికారులతో మాట్లాడారు. కార్యక్రమంలో కలికిరి సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, డిఎల్‌డిఓ లక్ష్మీపతి, డిపిఓ ధనలక్ష్మి, కలికిరి పంచాయితీ ఈఓ ఉదయ్‌కుమార్, ఈఓఆర్‌డి అబ్దుల్‌కలామ్‌జాద్, వ్యవసాయ అధికారిణి మమతారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం బోల్తా రైతు మృతి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో రైతు మృతి చెందిన సంఘటన నిమ్మనపల్లె మండలంలో గురువారం రాత్రి చోటు చేసుకొంది. బాధి తుల కథనం మేరకు మండలంలోని దిగువమాచిరెడ్డిగారిపల్లె పంచాయితీ గుడ్ల వారిపల్లెకు చెందిన రామాంజులు(48)రైతు సొంత పనులపై ద్విచక్ర వాహనంలో చౌడేపల్లెకు వెళ్ళి తిరుగు ప్రయాణంలో మార్గమదంలోని ఆచార్లపల్లె వద్ద ఎదురు గా వస్తున్న వాహానాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోల్లాపడింది. ఈ ప్రమా దంలో తలకు తీవ్రమైన గాయాలై పక్కనే ఉన్న నీటిగుంతలో పడి అక్కడిక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. మృతుని వివరాలు సేకరించి కుటుంబీకులకు అందజేశారు. ఈ ఘటనతనోబాదిత కుటుంబంలో విషాదం అలుముకొంది. మృతునికి భార్య కొండమ్మ, ముగ్గురు కుమార్తెలు కలరు. మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

మదనపల్లెక్రైం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య చేసుకొన్న సంఘటన గురువారం రాత్రి మదనపల్లెలో చోటు చేసుకొంది. పోలీసుల కథనం మేరకు పట్టణంలోని మార్వూరి వీధికి చెందిన హనీఫా(60) గురువారం రాత్రి ప్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబీకులు ఉరితాడు తొలగించి బాధితురాలిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ చేశారు. అయితే హానీఫా ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. అనంతరం కుటుంబ సభ్యులు మహిళ మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్ళిపోయారు. దీనిపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నారు.

ఇది రద్దుల ప్రభుత్వం : మాజీఎమ్మెల్యే రమేష్

రామసముద్రం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :

జగన్ ప్రభుత్వం అనేక ప్రజాసంక్షేమ పథకాలు, కార్పోరేషన్‌లను రద్దుచేసి రద్దుల ప్రభుత్వంగా పేరు గడించిందని మదనపల్లె నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద కురవ పల్లె పంచాయితీలోని మానేవారిపల్లె, నారేవారిపల్లె, మట్లవారిపల్లె, తిరుమలరెడ్డి పల్లె గ్రామాల్లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని రమేష్ ఆద్వర్యంలో టిడిపి కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత టిడిపి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సుకోసం ఏర్పాటు చేసిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కార్పోరేషన్‌లను నిర్వీర్యం చేసిందన్నారు. కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, కోశాధికారి శీతప్ప, మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్ గౌడు, మండల క్లస్టర్లు ఆర్‌వి. శ్రీనివాస గౌడు, మాజీ జడ్పిటిసి నాయ కులు శివశంకర్, నారాయణరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, క్రిష్ణంరాజు, రాజేష్, లక్ష్మిపతి, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గోపాలక్రిష్ణ, వేణు, వెంకట రమణా రెడ్డి, శ్రీనాథ్, నాగరాజు, క్రిష్ణంరాజు, డాక్టర్ శి, ఎల్.శివ పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం మరింత కేటాయించాలి

జమ్మలమడుగు, డిసెంబరు 16, ప్రభాతవార్త:

శ్మశాన వాటికకు స్థలం మరింత కేటాయించాలని రాజీవ్‌నగర్ కాలనీ వాసులు సచివాలయంలోని ఇన్‌చార్జి అధికారికి శుక్రవారం వినతిపత్రం సమ ర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ రాజీవ్ కాలనీలో వాసులకు గతంలో 8 సెంట్ల స్థలం కేటాయించారన్నారు. కాలనీలో రెండు వేలకు పైగా నివసిస్తున్నామని ఆ స్థలం సరిపోవడం లేదన్నారు. శ్మశాన వాటికకు చని పోయిన వారిని తీసుకొని పోవాలంటే రహదారి సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కావునా సంబంధిత అధికారులు స్పందించి శ్మశానికి స్థలం కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు, వీరభద్ర, రఘునాథ, రంగనాయకులు, కటిక నరసింహా, నారాయణ, నాగేంద్ర, సుబ్బరాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ సభ్యుడు మృతి

కేవి.పల్లె, డిసెంబరు 16 ప్రభాతవార్తః

మండలంలోని తీతవగుంటపల్లె మాజీ ఎంపీటీసీ సభ్యులు పాపయ్యనాయుడు(74) మతిచెందాడు. శుక్రవారం ఆయన మతికి పలువురు వైసీపీ నాయకులు నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యువజన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, వైకాపా నాయకులు తిమ్మారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, సుబ్రమణ్యం తదిరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వనరులతో పర్యావరణ రక్షణ

- ఎఫ్ఈఎస్ ప్రతినిధి విజయశేఖర్

తంబళ్లపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:

ఉమ్మడి వనరులతో పర్యావరణ పరిరక్షణతో పాటు సేంద్రియ ఎరువుల వాడకంతో రైతు సంఘాలు అభివృద్ధి చెందుతాయని (ఎఫ్ఈఎస్) ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ ప్రతినిధి విజయశేఖర్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఉమ్మడి వనరుల వారోత్సవాల సందర్భంగా పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఉమ్మడి వనరులపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తంబళ్లపల్లె, కన్నె మడుగు హైస్కూళ్లు, కస్తూర్బా, మోడల్ స్కూళ్లలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ది స్టడీ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉమ్మడి వనరుల వారోత్సవాలు జనవరి 4 వరకు జరుగుతాయన్నారు. కార్యక్రమాల్లో ఉమ్మడి వనరుల ఆవశ్యకత, పర్యావరణ, సేంద్రియ ఎరువుల వాడకం, మొక్కలు పెంపకం వాటి సంరక్షణ అవగాహన కార్యక్రమాలు చేపడతా మన్నారు. కార్యక్రమంలో హైస్కూళ్ల హెచ్ఎంలు ఆంజనేయులు, ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్, ఎఫ్ఈఎస్ ప్రతినిధులు పారేసమ్మ అనిత, రేష్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ఇదేం కర్మకు విశేష స్పందన

తంబళ్లపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం పంచాలమర్రి పంచాయతీలో తెదేపా అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలన పక్కదారి పట్టిందని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సక్రమంగా అందరకపోగా పెంచిన ధరలతో పాటు అన్ని రంగాల్లో పూర్తిగా విఫల మైందన్నారు. భవిష్యత్తులో రాబోయే రోజుల్లో తెదేపాకు ప్రజలు పట్టం కట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జి బేరీ శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, కాలా నారాయణ, మహిళా నాయకురాలు నాగరత్నమ్మ, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కోసువారిపల్లె పంచాయతీని పరుగులు పెట్టించండి : ఎంపిడిఓ

తంబళ్లపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీని అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధిలో పరుగులు పెట్టించాలని ఎంపీడీవో ఆనంద్ కుమార్ సూచించారు. శుక్రవారం ఆయన సచివాలయంలో సర్పంచ్ విజయలక్ష్మీ మండల ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. పంచాయతీలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకారంతో పనులు వేగం పుంజుకున్నాయని మరింత కృషితో ప్రతి ఒక్కరూ అభివృద్ధికి ముందుకు రావాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనులపై నిత్యం పర్యవేక్షణ కొనసాగి ప్రజాప్రతినిధుల సహకారంతో దశ దిశ నిర్దేశించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి నరసింహులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఆదినారాయణ, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌కు 5 మంది విద్యార్థులు ఎంపిక

తంబళ్లపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనబరిచిన ఐదు మంది విద్యార్థులు జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ పోటీలకు ఎంపికైనట్లు హైస్కూలు హెడ్మాస్టర్ ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం హైస్కూళ్లో ఎంఈవో త్యాగరాజు ఆదేశాల మేరకు జరిగిన ఎగ్జిబిషన్‌లో తంబళ్లపల్లె మోడల్ స్కూల్ విద్యార్థి జీవిత, హైస్కూల్ విద్యార్థి భవిత, వేణు మాకులపల్లి హైస్కూలు నుంచి జుబేరియా, కన్నెమడుగు హైస్కూలు నుంచి సాయిగణేష్, గోపి, దీన్ని హైస్కూల్ నుంచి పల్లవి ఎగ్జిబిషన్‌లో తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. వారికి తంబళ్లపల్లె సర్పంచ్ నీలూ మొయినుద్దీన్, స్కూలు కమిటీ ఛైర్మన్ సురేష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్‌పీ సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రాకతో ఉన్నట్లుండి గుర్తొచ్చిన పాపాఘ్ని

- తెలుగుయువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి

కమలాపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

సీఎం పర్యటన డిసెంబరు 23న కమలాపురంలో బహిరంగ సభ ఉన్న సందర్భంగా స్థానిక సీఎస్ఐ మైదానంలో సభా ప్రాంగణాన్ని పరిశీలించడానికి వచ్చి న కలెక్టరు విజయరామరాజు కడప- తాడిపత్రి జాతీయ రహదారిలోని పాపాఘ్ని నదిపై పూర్తిగా దెబ్బతిని గోతులు, గుంతలమయంతో ఉన్న అప్రోచ్ రోడ్డును చూసి రెండు రోజుల్లో పూర్తిగా పున ర్నించాలని ఎన్‌హెచ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారని తెలుగు యువత అధ్య క్షుడు పుత్తా ఎల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరుల తో మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా ఇప్పుడు అధికారులకు పాపాఘ్ని నది అప్రోచ్ రోడ్డు గుర్తొచ్చిందని విమర్శించారు. ఇన్ని నెలల నుంచి ప్రయా ణికులు, వాహనదారులు అష్టకష్టాలు పడుతుంటే కనిపించనిది ఇప్పుడు కనిపిం చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన సమ యంలో బుద్ధి చెబుతారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

రెండు రోజుల్లో అప్రోచ్ రోడ్డు నిర్మించాలి

- ఎన్‌హెచ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

కమలాపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి పర్యటన ఈనెల 23, 24 తేదీల్లో కమలాపురంలో బహిరంగ సభ ఉన్న సందర్భంగా కడప - తాడిపత్రి జాతీయ రహదారిలోని పాపాఘ్ని నదిపై పూర్తిగా దెబ్బతిన్న అప్రోచ్ రోడ్డును రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఎన్‌హెచ్ అధికారులను జిల్లా కలెక్టర్ విజయ రామరాజు ఆదేశించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ హార్టికల్చర్ సలహా దారుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

రైతులందరూ ఈ క్రాప్ చేసుకోవాలి

కమలాపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త:

మండలంలోని ఎర్రగుడిపాడు, నల్లింగాయపల్లె, చిన్నచెప్పలి, బి.రాజుపాలెం గ్రామాలను మండల వ్యవసాయాధికారి ఎం.సరస్వతి పర్యటించి సాగులో ఉన్న పంటలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. శనగ, మినుము, వేరుశనగ, పెసర తదితర పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. ఆర్‌బీకే సిబ్బంది చేస్తున్న ఈ క్రాప్ బుకింగ్‌ను కూడా పరిశీలించామని తెలిపారు. రైతులందరూ సాగు చేస్తున్న పంటలకు కచ్చితంగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు.

సమన్వయంతో పని చేసి లక్ష్యాన్ని సాధించాలి

దువ్వూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త:

గృహ నిర్మాణంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికా రులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది సమన్వయంతో పని చేసి లక్ష్యాన్ని సాధించాలని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వ

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎంపీపీ

వీరపునాయునిపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త :

వీరపునాయునిపల్లె మండలంలో ఇటీవల తుపా ను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను ఎంపీపీ రఘునాథరెడ్డి శుక్రవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలకు పరిహారం వచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ మేరకు దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు నష్టపరిహారం ఇచ్చేందు కు కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలి

వేంపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త :

విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని వేంప ల్లె తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు విజయకుమారి ఆధ్వ ర్యంలో పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన పలు నమూనాలను ఆమె పరిశీలించారు. న్యాయనిర్ణేతలుగా వచ్చిన వివేకానంద డిగ్రీ కళాశాల లెక్చరర్ ఓబుళరెడ్డి, నాగేంద్ర, విశ్రాంత సైన్స్ ఉపాధ్యాయులు కె.వి.ప్రసాద్‌రావు ప్రాజెక్టు లను పరిశీలించి ఐదు అంశాలను జిల్లాస్థాయికి ఎంపికచేశారు. రామిరెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాల, సంతమార్కెట్ జడ్పీ ఉన్నత పాఠశాల, తలిశెట్టి సుబ్రహ్మణ్యం బాలుర, బాలికల పాఠశాలలకు సంబంధించి విద్యార్థులు తయారు చేసిన ఐదు ప్రాజెక్టులను న్యాయ నిర్ణేతలు జిల్లాస్థాయికి ఎంపికచేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా పెంచండి

కొండాపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త :

ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా పెంచాలని డీఎస్పీ నాగరాజు అన్నారు. శుక్ర వారం కొండాపురం మండ లంలోని తాళ్లప్రొద్దుటూరు పోలీసుస్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. ఆయన తనిఖీలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామాలకు కానిస్టేబుళ్లను పంపించాలని అన్నారు. అలాగే మట్కా, జూదం లాంటి వాటిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీషీట ర్లను పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వాలని చెప్పారు. కేసుల వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సుదర్శన్ ప్రసాద్, ఎస్సై రవికుమార్, కానిస్టే బుళ్లు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భోజనంలో పౌష్టికాహారం ఉండేలా చూసుకోవాలి

పెనగలూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త

మధ్యాహ్న భోజనంలో అన్ని పోషకాలు ఉండేటట్లు జగనన్న గోరుముద్ద మెనూ ప్రకారం విద్యార్థులకు అంద జేయాల్సిన అవసరం ఎంతై నా ఉందని జడ్‌పిటిసి ఉద యగిరి సుబ్బరాయుడు అ న్నారు. మండల పరిధిలోని ఓబిలి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన ఆయన విద్యార్థులకు భోజన వసతి బాగా జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం భోజనాలను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాన్‌బాషా, ఎంపిటిసి షావుద్దీన్(సహబ్), కోఆప్షన్ సభ్యు లు మహబూబ్‌బాషా(లాడెన్), పంచాయతి కార్యదర్శి వరుణ్, మాజీ సర్పంచ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

బద్వేలు అర్బన్, డిసెంబరు 16 ప్రభాతవార్త :

నేడు శనివారం సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 8-30 గంటల నుండి 10-30 గంటల వరకు బద్వేలు, గోపవరం మరియు అట్లూరు మండలాల పరిధిలో విద్యుత్ అంతరా యం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి చంద్ర శేఖర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏడిఈ రవి చంద్ర శేఖర్ మాట్లాడుతూ 132/33 కెవి మరియు 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని, ఇందుకు విద్యుత్ వినియోగదా రులు సహకరించాలన్నారు. 10-30 గంటల అనంతరం యధావిధిగా విద్యుత్ సరఫరా జరుగుతుందని, ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరిం చాలని వారు తెలియజేశారు.

అమరవీరులకు ఘన నివాళి

బద్వేలు, డిసెంబరు 16 ప్రభాతవార్త :70

విజయ్ దివస్ సంద ర్భంగా శ్రీ రాచపూడి నాగ భూషణం డిగ్రీ మరియు పీ జీ కళాశాలల ఎన్‌సిసి, ఆ ర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వి ద్యార్థినీ, విద్యార్థులు పోరు మామిళ్ళ రోడ్‌లోని అమరవీ రుల స్మారక స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపానికి పూలమా ల వేసి ఆర్మీ విశ్రాంత అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అమరవీరుల త్యాగ ఫలాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో భారతదేశం సాధించిన విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం డిసెంబరు 16న విజయ్ దివస్ జరుపుకుం టున్నామని తెలియజేశారు. అమరవీరుల త్యాగాలు మరువలేనివని, దేశం కొరకు క్యాడెట్స్ సైనిక విభాగంలో ప్రవేశించడానికి వెనుకాడవద్దని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల పరిపాలనాధికారి రాచపూడి వెంక ట సాయి కృష్ణ మాట్లాడుతూ దేశ రక్షణకు అను క్షణం పోరాడే జవాన్ల త్యాగానికి నిలువెత్తు రూపం అన్నారు. ప్రతిఒక్కరూ దేశ భక్తి, సమాజ సేవ పెంపొందించు కోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఆర్మీ విశ్రాంత అధికా రులు పెంచలయ్య, శ్రీనివాసులు, రామిరెడ్డి, చంద్రుడు, మధుసూదన్, కళాశాల ఏఎన్ ఓస్, ఆర్మీ లెఫ్టినెంట్ బాల ఓబులేసు, నేవీ సబ్ లెఫ్టినెంట్ సుధాకర్ రెడ్డి, ఎయి ర్ వింగ్ సిటిఓ వీరేంద్ర మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

ఓబులవారిపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:

ఏపీఎండీ సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గత నెల రోజులుగా భోజన విరామ సమయంలో కార్యా లయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్నట్లు కన్వీనర్ రేకుల కుంట వెంకటేష్, ఎం ప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ బండారు భాస్కర్, నాయకులు ఈశ్వర య్యలు పాల్గొని నిరసన తెలిపారు. సమాన పనికి సమానవేతనం ఇచ్చే వారకు ఈ నిరసనలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

కోళ్ల పెంపకం, చిరు దాన్యాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

పంజం సుకుమార్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 16 ప్రభాతవార్త

జిల్లాలోని వ్యవసాయ రైతులు కోళ్ల పెంపకం, చిరు దాన్యాలపై అవగాహన కలిగి ఆదాయాలను సంపాదించు కోవాలని అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నా రు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని ఉర్లగట్టుపోడు సర్పంచ్ గోపి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై వాసన్ ఎన్‌జిఒ సంస్థ సీనియర్ ప్రోగ్రాం అధికారి సుధాకర్, డివిజనల్ ఇన్‌ఛార్జి కృష్ణార్జున ఆధ్వర్యంలో చిరు దాన్యాలపై ప్రత్యేకంగా రైతులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ అర్ధ ఎకరా పొలంలో 36 మోడల్స్, 2 ఆవులు, 50 కోళ్లు, 5 పొట్టేళ్లు, ఆకు కూరలు తదితర మోడల్ గురించి ఆరోగ్య పౌష్టికాహారం తదితర అంశాలపై ప్రత్యేకంగా రైతులు తెలుసుకొని వారి కుటుంబ పోషణకు చక్కటి అవగాహనతో లాభాలను పెంపొందించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఇన్‌ఛార్జి ఉషా, మాస్టర్ ట్రైనర్ సిద్దయ్య, హెచ్‌ఎస్‌ఎం సుజాత, ఎపి సిఎంఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మాజీ స్పీకర్‌కు ఘన స్వాగతం పలికిన ఆర్యవైశ్యులు

బద్వేలు అర్బన్, డిసెంబరు 16 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదన్ ఆచారి నేడు శనివారం బ్రహ్మంగారి మఠంలో జరుగుతున్న ఈశ్వరీదేవి అమ్మవారి ఆరాధన ఉత్సవాలకు విచ్చేసిన వారికి ప్రముఖ వ్యాపార వేత్త తులసి వెంకట శివ నారా యణ, కలసపాడు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ద రాజా, వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు వల్లంకొండు వెంకట రమణ లు కడప విమానాశ్రయంలో శుక్రవారం మధ్యాహ్నం ఆయనకు పూల బొకే, శాలువాతో ఘ న స్వాగతం పలికి బద్వేలు పట్టణంలోని తులసి వెంకట శివ నారాయణ స్వగృ హానికి ఆహ్వానించారు. మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదన్ ఆచారికి

బద్వేలు పట్టణంలోని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, మండి వ్యాపారులు తులసి నాగరాజ, యాదాళ్ళ కృష్ణమూర్తి, పబ్బతి సత్యనారాయణ, హజరత్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, మాజీ సెక్రటరి ఉరిమి శ్రీనివాసులు, శివరామ చౌదరి నాయుడుతో పాటు పలువురు ఆర్యవైశ్య యువ నాయకులు మేదాహల్లు భార్గవ్, సుదర్శన్, వినోద్, బండారు సురేష్ బాబు, అనుమలశెట్టి సిద్దయ్య, శివా, మాడపూరి హరి, బంటు, డా॥ శ్రీనివాసు లు, కొండపల్లి సుభాష్, శ్రీకాకుళం వెంకట సుబ్బయ్యతో పాటు పలువురు ఆర్య వైశ్య ప్రముఖులు, నాయకులు, వ్యాపారస్తులు భారీ స్థాయిలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ మధుసూదన్ ఆచారి మాట్లాడుతూ పుణ్య క్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలో జరగబోవు ఈశ్వరీదేవి ఆరాధన మహోత్సవాలకు తనకు అందిన ఆహ్వానం మేరకు నేడు శనివారం ఉత్సవాలలో తాను పాల్గొనడం జరుగుతుందన్నారు. రాయలసీమలో అనేక ప్రసిద్ధిగాంచిన దేవాలయాలు ఉండడం ఎంతో గొప్ప విషయం అన్నారు. బద్వేలు ప్రాంత ప్రజలు తన పట్ల ఆదరాభిమానాలు చూప డం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

బద్వేలు, డిసెంబరు 16 ప్రభాతవార్త :

క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్ర మంలో భాగంగా ఈ నెల 12 నుండి 18వ తేదీ వరకు జరిగే వారోత్సవాలలో శుక్ర వారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరు గా ఉంచడం వలన దోమల నివారణతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకు నే అవకాశం ఉంటుందని కమీషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి రోజూ పారిశుద్ధ్య కార్మికులు వార్డులలోకి వచ్చి తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా తీసుకువెళ్ళి డంపింగ్‌కు తరలిస్తారని, అయితే ప్రజలు మాత్రం చెత్తను వేర్వేరుగా చేసి పారిశు ద్ధ్య కార్మికులకు ఇవ్వవలసి ఉంటుందని, దీనిపైన ప్రజలు అవగాహన కలిగి పారిశు ద్ధ్య కార్మికులకు సహకరించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త, హానికర వ్యర్థాలను వేర్వేరుగా ఇచ్చిన బుట్టలలో వేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈ మూ డు బుట్టల విధానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించా రు. అనంతరం అన్న క్యాంటీన్ వద్ద ఎగ్జిబిషన్ నిర్వహించి క్లుప్తంగా వివరించారు.

ఒక్కసారి అవకాశం అంటూ... రాష్ట్రానికి తిరోగతి

చిట్వేలి, డిసెంబరు 16 ప్రభాతవార్త

ఒక్కసారి అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ తిరోగతిపాలు చేసి, అభివృద్ధిలో వైఫల్యం చెందారని కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథ్‌నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం నేతివారిపల్లెలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని మం డల టిడిపి అధ్యక్షుడు కెకె చౌదరి, టిడిపి నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడుతూ గత మూడేళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వివరించారు. ఈ కార్య క్రమంలో నాగయ్యయాదవ్, మహిళా నేత అనితదీప్తి, బాలకృష్ణయాదవ్, ఆదిల క్ష్మమ్మ, రమేష్, కట్టా లోకేష్, ఎదోటి రాజశేఖర్, శ్రీధర్, శ్రీవాణి, టిడిపి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్లీన్ ఆంధ్రప్రదేశ్ వ్యాసరచన పోటీల్లో విద్యార్థులకు బహుమతులు

రాజంపేట అర్బన్, డిసెంబరు 16 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపాలిటి పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ 2022 క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పట్టణంలోని పలువురు విద్యార్థులు ప్రతిభ చాటారు. వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతిని ఇన్‌ఫాం ట్ స్కూల్ విద్యార్థిని జి.విశ్వద(9వ తరగతి) సాధించింది. మన్నూరు హైస్కూల్ కు చెందిన ఇ.గీతిక ద్వితీయ బహుమతి సాధించింది. బాలికల హైస్కూల్ విద్యార్థిని ఎస్.జబీల తృతీయ బహుమతి సాధించింది. విజేతలకు మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి బహుమతులను, సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి, మేనేజర్ శేషఫణి, శానిటరి ఇన్‌స్పెక్టర్ పి.శంకర్, కౌన్సిలర్ నాను, రెడ్డిమాసి రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అరటి తోటలను పరిశీలించిన జాతీయ అరటి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు

రాజంపేట అర్బన్, డిసెంబరు 16 ప్రభాతవార్త

మాండూస్ తుఫాను ప్రభావంతో రాజంపేట డి విజన్‌లో పంట నష్టపోయి న గ్రామాలను జాతీయ అరటి పరిశోధన కేంద్రం సాంకేతిక అధికారులు శుక్ర వారం పరిశీలించారు. రా జంపేట మండలంలో హస్తవరం, చెర్లోపల్లె, పెద్దకారంపల్లె గ్రామాల్లోను, చిట్వేలి మండలంలో నాగవరం, సిఎం రాచపల్లె, రైల్వేకోడూరు మండలంలో కెఆర్ కండ్రి క గ్రామాల్లో జాతీయ అరటి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.ఫళని స్వామి, ఆర్‌పి ముత్తు, జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్రబాబుతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ అరటితోటల చుట్టూ ఈదురు గాలులకు చెట్లు వాలిపోకుండా, పడిపోకుండా గాలివేగాన్ని నిరోధించేందుకు అవిశ చెట్లు వేయాలని సూచించారు. అరటిచెట్లకు ఊతంగా కర్రలు ఏర్పాటు చేయా లని సూచించారు. పొలాల్లో వర్షాలకు నీరు నిల్వకుండా చూసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఉద్యాన అధికారి జి.సురేష్‌బాబు, ఆసియా, విహెచ్‌ఎలు రామ్మోహన్‌రాజు, సంపూర్ణ, కళ్యాణ్‌శ్రీరామ్, వెంకటాద్రి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతోనే అధిక దిగుబడులు

ఓబులవారిపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని వ్యవసాయ ఎంసీఏ బుల్లయ్య తెలిపారు. శుక్రవారం కటికంవారిపల్లె లో గార్డెన్ పొలంలో కొంద రు అదే గ్రామానికి చెందిన వారు కూరగాయలు వేయ డం తదితర వ్యవసాయానికి సంబంధించిన ప్రకృతి వ్యవసాయ ఘన జీవామృ తం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అజ్ఞాత్రం తదితర ప్రకృతి రసాయనాలు తయారు చేసి పంటలకు వాడడం వల్ల ఎటువంటి తెగుళ్లు సోకకుండా అధిక దిగుబడులు వస్తున్నాయని తెలిపారు. వ్యవసాయంలో ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తదితర రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొన్న బైకు-వ్యక్తి మృతి

చిట్వేలి, డిసెంబరు 16 ప్రభాతవార్త

ఆగి ఉన్న బొలోరో వాహనాన్ని ఢీకొట్టి ఈపూరి బాబు(42) అనేవ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం అర్ధరాత్రి చిట్వేలిలో చోటు చేసుకొంది. ఈ మేరకు శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు పెం చలకోన దైవదర్శనానికి వెళ్లి తిరిగి పుల్లంపేట మండ లం అనంతయ్యగారిపల్లె గేట్‌కి వెళ్తూ ఉండగా చిల్లవాండ్లపల్లి వద్ద ఆగి ఉన్న లగేజి బొలోరో వాహనాన్ని ద్విచక్ర వాహనం నడుపుతున్న ఈపూరి బాబు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించినట్లు ఎస్ఐ సుభాస్‌చంద్రబోస్ పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో శవపరీక్ష నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

టిడ్కోలో మౌలిక వసతులు యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి

-మున్సిపల్ కమీషనర్‌లను, కాంట్రాక్టర్‌లను ఆదేశించిన కలెక్టర్

రాయచోటి.డిసెంబర్ 16 ప్రభాతవార్త

టిడ్కోలో మౌళిక వసతు లు యుద్ధ ప్రాతిపదికన కల్పిం చాలని అధికారులను, కాంట్రా క్టర్‌లను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో టిడ్కో ఇళ్ల నిర్మాణం పురోగతి, వసతులు కల్పన అభివృద్ధి పనులపై మున్సిపల్ కమీషనర్‌లతో పాటు కాంట్రాక్టర్‌లతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ పట్టణ ప్రాంత పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రా ష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందజేసే ప్రక్రియ వేగవంతం చేసేందుకు పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌లను కలెక్టర్ ఆదేశించారు. మదనపల్లి గృహాల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులన్నీ మొదలుపెట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. సిసి రోడ్లు, ఇంటింటికి నీటి కనెక్షన్, అండర్ డ్రైనేజ్ తదితర పనులన్నీ జనవరి చివరిలోగా పూర్తి చేయాలన్నారు. ఎస్‌టిపి పనులను ఒక వారంలోగా పూర్తి చేయాలన్నారు. మదనపల్లి, రాయచోటి టిడ్కోలో ఎంతమంది లబ్దిదారులు, ఎన్ని పూర్తి అయ్యాయి, ఇంకా ఎన్ని పూర్తి చేయాలి వంటి వివరాలను మున్సిపల్ కమీషనర్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నా రు. వచ్చే వారంకల్లా పనులన్నీ ప్రారంభం కావాలన్నారు. రాయచోటి టిడ్కోలో పెండింగ్ పనులను జనవరి మొదటి వారంలోగా పనులు ప్రారంభించాలన్నా రు. ఈ సమీక్షలో రాయచోటి మున్సిపల్ కమీషనర్ రాంబాబు, టిడ్కో డీఈలు, కాంట్రాక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ లక్ష్యం

రాయచోటి.డిసెంబర్ 16 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యం లో శుక్రవారం రాయచోటి భవితా కేంద్రం నందు సానిపాయి గ్రామస్తు లు పైడి వెంకటయ్య వర్ధంతి సంద ర్భంగా ఆయన కుమారుడు పైడి పరమేష్ ఆర్థిక సౌజన్యంతో భవితా కేంద్రంలో చదవుకుంటున్న పిల్లలకు, చిత్తూ రు రోడ్డు మార్గంలో గుడిసెలలో నివసించే పేదలకు మాంసాహార అన్నదానం చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్ తెలిపారు. తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని అలాగే ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని తెలిపారు. అనంతరం దాత పైడి రమేష్ మా ట్లాడుతూ ఇలా తన తండ్రి వర్ధంతి రోజున అన్నదానం చేయడం చాలా సంతో షంగా ఉందని ఇలాంటి సేవా కార్యక్ర మాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం భవితా కేంద్రం సిబ్బంది నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ ఇలా పిల్లల కు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని దాతకు మా భవితా కేంద్రం తరపన ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ వి.హరీష్‌చంద్ర, లయన్ వెంకటచలప తి, నందిని ట్రావెల్స్ నాయక్, దాత కుటుంబ సభ్యులు నాగేశ్వర్, నందకిషోర్, పైడిత్రివేణి, భవితా కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆలయాలలో ధనుర్మాస పూజలు

రామాపురం.డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల పరిధిలోని వైష్ణవ శైవ అమ్మవారి ఆలయాలలో ధనుర్మాస పూజలు శనివారం నుంచి ప్రారంభమవుతా యని ఆలయ నిర్వాహకులు తెలి పారు. మండలంలోని నీలకంఠరావు పేట వాసవీ కన్యకా పరమేశ్వరి ఆల యం కోదండ రామాలయం కంబారా యునిగుట్ట మహావిష్ణు ఆలయం, హసనాపురం మూలస్థానేశ్వర స్వామి ఆలయం తదితర గ్రామాలలో ధనుర్మాసం వచ్చిన సందర్భంగా ఉదయాననే పూజలు మహా నైవేద్యాలు మహా మంగళ హారతులు నిర్వహిస్తారని వారు తెలిపారు. మార్గశిర మాసంలోని శనివారం నుంచి ధనుస్సు రాశిలో సూర్యుడు సంక్రమణ చెందుతూ ఉండటంతో ఈ ధనుర్మాస పూజలు గోదాదేవి పూజలు నిర్వహిస్తున్నట్లు అనాది గా ఆచారం కూడా ఉందని వారు తెలిపారు.

ఇదేం ఖర్మ కార్యక్రమంలో ప్రజల్లోకి ప్రభుత్వ వైఫల్యాలు

సంబేపల్లి.డిసెంబర్ 16 ప్రభాతవార్త

మన రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమంలో ప్రజల్లోకి వైసిపిప్రభుత్వం అవలంభిస్తు న్నటు వంటి వైఫల్యాలను ప్రజలకు తెలియజేడమే ము ఖ్యఉద్దేశ్యమన్నారు. శుక్రవా రం రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు సంబేపల్లి మండలంనాగిరెడ్డి గారిపల్లి పంచాయతీ గోరావాండ్లపల్లిలో టీడిపి మండల అధ్యక్షులు చిన్న రెడ్డెయ్యయాదవ్ మన రాష్ట్రానికి ఇదేం కర్మ అనే కార్యక్రమం కార్యకర్తలతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వైకాపా నాయకులు అరాచ కాలు అవినీతి తప్ప అభివృద్ధి మాత్రం ఎక్కడా జరగలేదన్నారు. నిత్యావసర ధరలు పెంచుకుంటూ పోతుందన్నారు. కరెంటు బిల్లు, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపినాద్‌రెడ్డి, హరియాదవ్, బత్తలరవి, శేఖర్, గురవ య్య, గంగరాజు, ఆదెన్న, శివయ్య, లక్ష్మీనరసయ్య, మల్లిఖార్జున, రవిశంకర్, సురేష్, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

అధ్వాన్నంగా మారిన గ్రామ రహదారులు

బద్వేలు రూరల్, డిసెంబరు 16 ప్రభాతవార్త :

మండల పరిధిలోని పలు గ్రామాలలో గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు ప్రధాన రహదారులు సైతం గుంతలమయమై బురదమయంగా మారి పాదాచారులకు, వాహనదారులకు ఇక్కట్లకు గురిచేస్తుండడంతో స్థానిక గ్రామీణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామం నుండి ఎంతో మంది మండల స్థాయి నాయకులు ఉన్నా పట్టించుకున్న పరిస్థితి లేదని, సదరు అధికారులు చొరవ చూపి రహదారులకు మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు.

పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లు ధరఖాస్తులను పక్కాగా వెరిఫికేషన్ చేయాలి

-జిల్లా కలెక్టర్ గిరీష